



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, జనవరి 12, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ధరణి పేరుతో భూములన్నీ దోచుకున్నారు

ప్రభుత్వ భూములను ప్రైవేటుపరం చేశారు

కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపాలి.. బుల్డోజర్లు దించాలి

కేంద్ర మంత్రి బండి సంజయ్



## దారులన్నీ పల్లెలకే..

సంక్రాంతికి సొంతూళ్లకు పట్నం జనం.. వాహనాలతో కిక్కిరిసిన రోడ్లు

బారులు తీరిన విజయవాడ రహదారి.. పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్

32 కిలోమీటర్ల ప్రయాణానికి 3 గంటలు

250కి పైగా ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలపై కేసులు నమోదు

సంక్రాంతి వచ్చిందంటే సందడే సందడి. పండుగ సంబురాలను సొంతూరులో జరుపుకోవడానికి పట్నం వాసులు పల్లె బాట పట్టారు. వరుస సెలవులు రావడంతో ఉద్యోగులు, పిల్లలు అందరూ ఊర్లకు పయనమయ్యారు. బారులు తీరిన బస్సులు.. కిక్కిరిసిన ప్రయాణికులతో బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు జనంతో నిండిపోయాయి. మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ (ఎంజీబీఎస్), జూబ్లీ బస్‌స్టేషన్(జేబీఎస)లలో అడుగు తీస్తే అడుగుపెట్టలేని పరిస్థితి కనిపిస్తోంది. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లు కూడా జనంతో కిక్కిరిసిపోతున్నాయి. ఇక ప్రైవేటు వాహనాలు, సొంత వాహనాల్లో పల్లెలకు పోయే ప్రయాణికులతో నగర శివార్లలోని రోడ్లన్నీ రద్దీగా మారాయి. ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి ప్రాంతాల నుంచి టీజీఎసఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడుపుతోంది. పండుగ పేరిట ఆర్టీసీ బస్సుల్లో 50% చార్జీలు పెంచడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయా బస్‌స్టేషన్లకు చేరుకోవడానికి హైదరాబాద్ వాసులు మెట్రో రైళ్లను ఆశ్రయించడంతో.. వాటిల్లోనూ ప్రయాణికుల రద్దీ రోజువారీ కంటే రెట్టింపుగా కనిపిస్తోంది. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే దారుల్లో వాహనాలు పెద్ద ఎత్తున బారులు తీరడంతో అక్కడక్కడ ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. శనివారం హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) కార్లతో కిక్కిరిసింది.



నిమిషానికి సగటున 75-80 కార్లు వెళ్లాయి. జాతీయ రహదారిపై ఒక పాయింట్ వద్ద నిల్చొని పరిలించగా.. ఈ కార్ల ప్రవాహం లెక్క తేలింది. హైదరాబాద్-విజయవాడ రహదారిలో ఉన్న పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు, కీసర టోల్ ప్లాజాల వద్ద వేలాది వాహనాలు బారులు తీరాయి. ఒక్కొటోల్ ప్లాజాలో సగటున 16 గేట్లు ఉంటే.. వాటిలో 10కి పైగా విజయవాడ రహదారికి వెళ్లే వాహనాలను

(మిగతా 2వ పేజీలో)



## మహా కుంభ మేళాకు వేళాయె!

రేపటి నుంచే అతి పెద్ద హిందూ ఉత్సవం

144 ఏళ్లకొకసారి వచ్చే ఆధ్యాత్మిక సమ్మేళనం

45 రోజులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు

40 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా

ప్రయాగ్‌రాజ్‌లో ఆధ్యాత్మిక శోభ

# కొత్త కంపెనీలను పిలవండి



మద్యం సరఫరాపై ఎక్సైజ్ శాఖకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

మద్యం రేట్ల పెంపు విషయంలో కంపెనీల ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు

ధరల నిర్ణాయక కమిటీ నివేదికను వీలైనంత త్వరగా తెప్పించండి

మద్యం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూడాలి

గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా భూగర్భ విద్యుత్ లైన్లు వేయాలి

దీనిపై వివిధ దేశాల్లో అత్యున్నత విధానాలను పరిశీలించండి

ఎక్సైజ్, విద్యుత్ శాఖలపై వేర్వేరుగా సీఎం సమీక్షలు

హైదరాబాద్: రాష్ట్రంలో మద్యం సరఫరా చేయడం కోసం కొత్త కంపెనీలను ఆహ్వానించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మద్యం సరఫరా కంపెనీలను ఎంపిక చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసి, దరఖాస్తులు స్వీకరించాలని.. ఇందుకోసం కనీసం నెల రోజులు గడువు ఇవ్వాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న కంపెనీల నాణ్యత ప్రమాణాలు, సరఫరా సామర్థ్యాన్ని పరిశీలించి పారదర్శకంగా ఎంపిక చేయాలని.. ఇప్పటికే సరఫరా చేస్తున్న కంపెనీల కోసం సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని స్పష్టం చేశారు. మద్యం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు. శనివారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎక్సైజ్ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. యునైటెడ్ బ్రూవరీస్ (యూబీ) కంపెనీ బీర్ల ధరల పెంపు డిమాండ్, బకాయిలు చెల్లించనందున తెలంగాణలో తమ బ్రాండ్ మద్యాన్ని సరఫరా చేయబోమని ప్రభుత్వానికి లేఖ రాసిన అంశంపై చర్చించినట్టు తెలిసింది.

### కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదు

యూబీ కంపెనీ వాదనను అధికారులు వివరించగా.. మద్యం కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని సీఎం స్పష్టం చేశారు. ఈ క్రమంలో పొరుగునే ఉన్న ఏపీ, మహారాష్ట్రలతోపాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న రేట్లను పరిశీలించాలని సూచించారు. కంపెనీలకు ఇచ్చే రేట్లను హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని ధరల నిర్ణాయక కమిటీ నిర్ధారిస్తుందని, ఆ కమిటీ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని గుర్తు చేశారు. ఆ కమిటీ తన నివేదికను త్వరగా ఇచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి క్రమం తప్పకుండా ఎక్సైజ్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలోని బకాయిలను కూడా క్రమంగా క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో మద్యం తయారీ, సరఫరా కోసం ఐదు సంస్థలకు అనుమతినిచ్చి, నిలిపివేసిన నేపథ్యంలో ఇప్పుడు వాటి గురించి పరిశీలించాలని సీఎం సూచించినట్టు సమాచారం. అయితే ఈ ఐదు సంస్థల్లో ఒక సంస్థకు డిస్టిలరీ ఏర్పాటుతోపాటు

(మిగతా 2వ పేజీలో)



కొండపోచమ్మ జలాశయంలో

## ఐదుగురు యువకుల దుర్మరణం

అంతా హైదరాబాద్ నగర వాసులే.. మృతుల్లో ఇద్దరు సొంత అన్నదమ్ములు

20 నిమిషాలు సాయం కోసం పిలుపు.. 7 గంటల గాలింపు.. మృతదేహాలు లభ్యం

## సంక్రాంతి నుంచి సంక్షేమరాజ్యం

26 నుంచి సంక్షేమ పథకాలకు శ్రీకారం

అర్హులకు ఎన్ని లక్షల తెల్లకార్డులైనా ఇస్తాం

భూభారతితో రైతు భూముల సర్వే యోచన

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



ఖమ్మం, జనవరి 11 : రాష్ట్రంలో సంక్రాంతి నుంచి సంక్షేమరాజ్యం రాబోతోందని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం నుంచి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడతామన్నారు. ఖమ్మంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులకు జనవరి 26నుంచి పథకాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. అర్హులైన పేదలకు ఎన్ని లక్షల తెల్లకార్డులైనా ఇస్తామని తెలిపారు. రైతుభరోసా కింద రూ.12వేలు 26 నుంచే ఇవ్వబోతున్నామని

(మిగతా 2వ పేజీలో)



## కొండపోచమ్మసాగర్ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలి: కేసీఆర్

మృతుల కుటుంబాలకు 15 లక్షల పరిహారం ఇవ్వాలి: హరీశ్

ప్రభుత్వం తగు ఆర్థికసాయం చేయాలి: కేటీఆర్, కవిత

ఘటనపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి

## సోన్‌మార్గ్ టన్నెల్ ప్రారంభం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా: మోదీ



# ప్రజాస్వామ్య ఖూని కోసం జమిలి ఎన్నికలు?


## సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు, రవినాయక్



మిర్యాలగూడ, జనవరి 11:- (వార్తమిర్రర్) : భవిష్యత్తులో బలమైన ప్రజా ఉద్యమం ఉధృతం చేయడానికి, కార్యక్రమాలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వీరెపల్లి వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ మండల కార్యదర్శి ఎం.రవినాయక్ శనివారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశంలో వారు మాట్లాడుతు దేశంలో బిజెపి అధికారంలో వచ్చిన నాటి నుండి కార్మికులు, రైతులు, పేద ప్రజ వ్యతిరేక విధానాలను తీసుకువస్తూ రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి తప్పుడు పద్ధతుల్లో పరిపాలన చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం పై సమరశీల ఉద్యమాలకు పోరాటాలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు అదేవిధంగా బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను విడనాడి ప్రభుత్వ సంస్థలన్నీటిని కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించే పద్ధతిని ఉపసంహరించుకోవాలని నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయడం కోసం మోడీ ఇచ్చిన హామీని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను ఇవ్వాలని భారత రాజ్యాంగాన్ని అవమాన పరీక్షించిన అమిత్ షా ను దేశం నుండి తరిమికొట్టాలని మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య వైషమ్యాలని పెంపొందించి పాలన సాగించాలని దుర్బుద్ధి విడనాడాలని అదేవిధంగా రాష్ట్రాల హక్కులను కాల రాయడం బిజెపి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని మణిపూర్లో గిరిజన తెగల మధ్య శాంతిని నెలకొల్పాలని బిజెపిలో చేరిన వెంటనే అవినీతి,అక్రమాల కేసులను రద్దు చేయడం అదానిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయకుండా తాత్సారం చేయడం మోడీ ప్రభుత్వానికి సిగ్గుచేటని దొంగను వెంటబెట్టుకొని మోడీ దొంగ దొంగ అని అర్చినట్టుగా ఉందని విమర్శించారు. మోడీ మూడోసారి అధికారంలో వచ్చిన వెంటనే ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో ఎన్నికలలో దుబార ఖర్చులను తగ్గించాలని పేరుతో జమిలీ ఎన్నికలు తీసుకురావడం భారత రాజ్యాంగాన్ని ఖూని చేయడమేనని, నియంతృత్వం విధానాలను కార్పొరేట్ పెట్టుబడుదారి విధానాలను అమలు చేయడం కోసం ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో అధ్యక్ష తరహాపాలన తీసుకురావడం కోసం బిజెపి తప్పుడు పద్ధతిలో పార్లమెంటులో చట్టం చేయడం కోసం తీవ్ర కుటీల ప్రయత్నాలు చేస్తున్నదని ఎటువంటి తప్పుడు పద్ధతులను మానుకోవాలని, అదేవిధంగా బిజెపి అధికారంలో వచ్చిన నాటి నుండి మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మహిళలపై దాడులు దౌర్జన్యాలు నిత్యకృత్యంగా మారాయని అనేక కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను తీసుకువచ్చి 12 గంటల పనిచేయాలని అదేవిధంగా యూనియన్లు పెట్టుకునే హక్కు లేకుండా చేయాలని దేశంలో గిరిజనులకు హక్కు లేకుండా అటవి హక్కుల చట్టాన్ని తుంగలో తొక్కి దేశ సంపదనన్నిటిని భూగర్భ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పితో ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని నీరుగారుస్తూ అంబానీ, అదాని జపం చేస్తున్న పరిస్థితి ఉన్నదని, రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేయలేదని అదేవిధంగా రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. కమిటీల పేరుతో కాలయాపన చేయడం సరిగాదని దేశంలో ఉన్నదని అందుకోసం దేశ భవిష్యత్తు ఎర్రజెండాపై ఆధారపడి ప్రజా పోరాటాలపై ఆధారపడి దేశంలో కార్మికులు, కర్షకులు, పేద ప్రజలు వ్యవసాయ కూలీలను కాపాడుకునే ఆలోచనలు చట్టాలు హక్కులు ప్రజా రంజక పాలన అందించే అవకాశం కేవలం ఎర్రజెండాలకే ఉంటుందన్నారు. అదేవిధంగా భూపోరాటాలు, వేలాదిమంది గూడు లేని ప్రజలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున అనేక ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొని పోరాటం నిర్వహిస్తుంది ఎర్రజెండా మాత్రమేనన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తి మెండుగా ఉన్నదని ఆనాడు పోరాటం చేసిన అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కన్నెకంటి రామకృష్ణ, వస్కుల సూర్యం, పిల్లి సైదులు, గౌస్, నీరజ, వెంకన్న పాల్గొన్నారు

# 10 లక్షల కోట్ల పెట్టుబడులు

మీడియాతో మాట్లాడారు. పలు రంగాల్లో కొత్త ఆలోచనల దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తున్న అంశాలను వివరించారు. ఆయన చెప్పిన అంశాలు సంక్షిప్తంగా....



### గ్రీన్ హైడ్రోజన్ హబ్

"పూర్తిగా హరిత ఇంధనంతోనే ఇక్కడ హైడ్రోజన్ తయారవుతుంది. సముద్రపు నీటిని రసాయనిక ప్రక్రియ ద్వారా విడగొట్టి గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తారు. ఈ హబ్‌లో రసాయనాలు, ఎరువులు వంటివి తయారుచేసి ఎగుమతి చేస్తారు. హరిత ఇంధనంతో తయారైన రసాయనాలు, ఎరువులకు విదేశాల్లో డిమాండ్ ఉంది. దీనికి పొరుగునే ఉన్న ఎన్టీపీసీ ?థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు మండించడం వల్ల వెలువడే కార్బన్ డై ఆక్సైడ్‌నూ ఈ ప్లాంట్‌లో హైడ్రోజన్ తయారీకి వాడతారు. దీనివల్ల వాతావరణంలోకి విడుదలయ్యే కర్బన ఉద్గారాలు తగ్గిపోతాయి. సంప్రదాయ విద్యుత్‌తో కాకుండా హైడ్రోజన్‌తో ఉక్కు, అల్యూమినియం తయారుచేయడం వల్ల ఆ సమయంలో వెలువడే వేడి కూడా తగ్గుతుంది. దీనివల్ల వాతావరణ కాలుష్యం తగ్గుతుంది. పర్యావరణాన్ని కాపాడటంలో మన దేశ లక్ష్యాలను సాధించడానికి ఇది ఉపయోగపడుతుంది. గ్రీన్ కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీని టేకోవర్ చేసి గ్రీన్ అమ్మోనియా తయారుచేసి ఎగుమతి చేయబోతోంది. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ ద్వారా ఉత్పత్తి అయిన పునరుత్పాదక విద్యుత్‌ను కాకినాడ తీసుకువచ్చి దాని ద్వారా గ్రీన్ అమ్మోనియా తయారు చేస్తారు. ఈ ప్లాంట్‌పై ఈ కంపెనీ రూ.25వేల కోట్లు పెట్టుబడి పెట్టబోతోంది"

### రిలయన్స్ బయో గ్యాస్ కేంద్రాలు

"రిలయన్స్ సంస్థ రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ కేంద్రాలు ఏర్పాటు చేయబోతోంది. ఒక్కోటీ రూ.130 కోట్ల పెట్టుబడితో పెట్టనున్నారు. వృ?థా భూముల్లో గడ్డి పెంచి దానిద్వారా ఈ కేంద్రాల్లో బయోగ్యాస్ ఉత్పత్తి చేస్తారు. రైతుల నుంచి భూమిని కౌలుకు తీసుకుంటారు. ఎకరానికి ఏడాదికి రూ.30వేలు కౌలు ఇస్తారు. బయోగ్యాస్ తయారీలో ఉత్పత్తయ్యే వృ?థా పదార్థం ఎరువుగా వినియోగించి భూసారం పెంచడానికి వాడుకొనే వీలుంది. ఈ కేంద్రాల ఏర్పాటు ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కూడా వస్తాయి"

### కుప్పంలో బ్యాటరీ శ్వాపింగ్ చార్జింగ్ పథకం

"కుప్పం నియోజకవర్గంలో ప్రతిఇంటి మీదా సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం సౌర ఫలకాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఇళ్లలో విద్యుత్ వాహనాల బ్యాటరీలను చార్జింగ్ చేయించుకోవడానికి బెంగళూరుకు చెందిన సంస్థ ముందుకొచ్చింది. చార్జింగ్ అయిన బ్యాటరీలను విద్యుత్ వాహనాల్లో వినియోగించుకోవడానికి అద్దెకు ఇస్తుంది. విద్యుత్ వాహనాలను వాడేవారు తమ బ్యాటరీలో చార్జింగ్ అయిపోయిన వెంటనే ఈ సంస్థకు దానిని ఇస్తే, ఫుల్ చార్జింగ్ ఉన్న మరో బ్యాటరీ అద్దెకు ఇస్తారు. అలా అవసరం వచ్చినప్పుడల్లా బ్యాటరీలు మార్చుకోవచ్చు. దీనికి ఆ సంస్థ కొంత మొత్తం వసూలు చేస్తుంది. దీనికోసం తమ వద్ద వేల సంఖ్యలో ఉన్న బ్యాటరీలను కుప్పం నియోజకవర్గంలోని ఇళ్లలో చార్జింగ్ చేయించుకొని దానికి ఆ ఇంటివారికి ఆ సంస్థ కొంత మొత్తం చెల్లిస్తుంది. ఆ ఇంటి యజమానికి ఇది అదనపు ఆదాయం తెచ్చిపెడుతుంది. సౌర ఫలకాల వల్ల ఉచిత విద్యుత్ వస్తే దానిని చార్జింగ్‌కు వాడుకోవడం వల్ల అదనపు ఆదాయం వస్తుంది. కుప్పంలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేసి బాగుంటే రాష్ట్రం అంతా విస్తరిస్తారు"

### ప్రతి ఇంటికీ సౌర ఫలకాలు

"ప్రభుత్వ ఖర్చుతో ప్రతిఇంటికీ సౌర ఫలకాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచనలు చేస్తోంది. సూర్యఘర్ ప?థకం కింద ప్రస్తుతం ఈ ఫలకాల ఏర్పాటుకు కేంద్రం సబ్సిడీ ఇస్తోంది. ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి ప్రభుత్వం మొత్తం ఖర్చు భరించి వారి ఇళ్లపై సౌర ఫలకాలు ఏర్పాటు చేయిస్తోంది. తాజాగా అన్ని వర్గాలవారి ఇళ్లపైనా వీటిని ఏర్పాటు చేయడంపై యోచిస్తున్నారు. ప్రభుత్వం తన ఖర్చుతో వీటిని ఏర్పాటు చేస్తుంది. వీటి ద్వారా తయారయ్యే విద్యుత్‌లో కొంత భాగం ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చేవరకూ తీసుకొని, తర్వాత మొత్తం యూనిట్‌ను ఇంటి యజమానికి అప్పగించేస్తారు. అప్పటినుంచి మొత్తం విద్యుత్ యజమానికే చెందుతుంది. సుమారుగా ఐదేళ్లపాటు కొంత వాటా విద్యుత్‌ను ప్రభుత్వం తీసుకొనే అవకాశం ఉంది. దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకు వచ్చే సౌర విద్యుత్ లభ్యత పెరుగుతుంది"

### బ్యాటరీ చార్జింగ్ స్టేషన్లు

"విద్యుత్ వాహనాలకు ఉపయోగపడేలా రాష్ట్రవ్యాప్తంగా 5వేల చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. దీనితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఫుల్‌చార్జింగ్ బ్యాటరీని అప్పటికప్పుడు మార్చుకొనే శ్వాపింగ్ కేంద్రాలు కూడా ఏర్పాటు చేయబోతున్నాం"

### మరికొన్ని కొత్త ఆలోచనలు...

"ప్రభుత్వపరంగా మరికొన్ని కొత్త ఆలోచనలు చేస్తు న్నాం. కుప్పం నియోజకవర్గంలో వినికిడి సమస్యలు, మానసిక ఎదుగుదల సమస్యలు, మాట్లాడటంలో సమస్యలు ఉన్న పిల్లలకు వివిధ అంశాలను యాప్‌ల సహాయంతో నేర్పే టెక్నాలజీని ఒక సంస్థ తెచ్చింది. దానిని కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో వాడి చూస్తున్నాం. ఇది బాగుందని, ఉపయోగకరంగా ఉందని అంగన్‌వాడీ కార్యకర్తలు చెబుతున్నారు. ఫలితాలు బాగుంటే రాష్ట్రం అంతా అమలు చేస్తాం. ఆర్గానిక్‌ఉత్పత్తులు ఏ పొలంలో, ఏ ప్రాంతంలో పండాయో తెలిపే కొత్త టెక్నాలజీని ఒక సంస్థ తెచ్చింది. ప్యాకింగ్‌పై ఉన్నగుర్తులను ఫొటో తీస్తే అది ఏ ఊరి పొలంలో పండిందో ఆ టెక్నాలజీ చెబుతుంది. రాష్ట్రంలో సుమారుగా పదివేల ఎకరాల భూమికి ఆర్గానిక్ పంటలు పండించడానికి సర్టిఫికెట్ అనుమతి ఉంది. ఈ విస్తీర్ణం ఇంకా పెంచడానికి ప్రయత్నిస్తున్నాం. సర్టిఫైడ్ పంటలను కొనుగోలు చేయడానికి చాలా సంస్థలు ముందుకొస్తున్నాయి. రాష్ట్రాన్ని మార్కెట్ చేయడానికే దావోస్ పర్యటనకు వెళుతున్నాను. ఇక్కడ ఉన్న అవకాశాలను అక్కడకు వచ్చినవారికి వివరిస్తాం. కంపెనీల యాజమాన్యాలతో నెట్‌వర్కింగ్ చేసుకొని రాష్ట్రానికి ఆహ్వానిస్తాం".

# మహా కుంభ మేళాకు వేళాయె!



## రేపటి నుంచే అతి పెద్ద హిందూ ఉత్సవం

## 144 ఏళ్లకొకసారి వచ్చే ఆధ్యాత్మిక సమ్మేళనం

## 45 రోజులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు

## 40 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా

## ప్రయాగ్‌రాజ్‌లో ఆధ్యాత్మిక శోభ

మహా కుంభమేళా..! ప్రపంచంలోనే అతి పెద్ద హిందూ ఉత్సవం! ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే మహోత్తర సమ్మేళనం! ఆహ్వానం లేకుండానే కోట్లాదిమంది హాజరయ్యే వేడుక! భారతీయ ఆధ్యాత్మికతకు, ఆత్మకు ప్రతిరూపంగా భావించే 'మహా కుంభమేళా'కు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ సిద్ధమైంది. సోమవారం నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజులపాటు గంగా, యమున, సరస్వతి నదుల సంగమ ప్రాంతంలో మహా కుంభమేళా జరగనుంది. జనవరి 13న పుష్య పౌర్ణమి స్నానంతో ప్రారంభమయ్యే ఈ బృహత్తర క్రతువు ఫిబ్రవరి 26 మహా శివరాత్రి నాడు ముగుస్తుంది. 144 ఏళ్లకు ఒక్కసారి వచ్చే అరుదైన వేడుక కావడంతో యూపీ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ప్రయాగ్‌రాజ్‌ను యోగి సర్కార్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతోంది. పట్టణంలో అడుగు పెట్టిన చోటు నుంచే ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. దాదాపు ప్రతి కూడలిలో గజ్జెలు, ఢమరుకం వంటి చిహ్నాలను ఉంచింది. గోడలకు పెయింటింగులు వేయించింది! విద్యుత్తు, ఇతర స్తంభాలకు త్రినేత్రం తదితర సొబగులను అద్దింది. నెలన్నరపాటు పుణ్య స్నానాలు ఆచరించేందుకు దాదాపు 40 కోట్ల మంది భక్తులు, యాత్రికులు వస్తారని యూపీ సర్కారు అంచనా వేస్తోంది. త్రివేణి సంగమానికి ఇరువైపులా దాదాపు 4 వేల హెక్టార్లలో సౌకర్యాలు కల్పిస్తోంది.





## శ్రీ సాహితీ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు నిర్వహించిన భీమ్స్ 2024 లో టాపర్ గా నిలిచిన పొలగాని సంపత్ గౌడ్, శోభారాణి ల కూతురు పోలగాని జైత్రి గౌడ్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : శ్రీ సాహితీ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు నిర్వహించిన బీమ్స్ 2024 ఉత్తమ ప్రతిభ కనబరిచిన, పోలగాని జైత్రి గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన, (చైర్మన్ ఎస్ ఎన్ ఈ ఐ & లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్) జి రాధాకృష్ణ చేతుల మీదుగా పొలగాని జైత్రి కి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పోల గాని జైత్రిని బోడ వెంకటరమణ గౌడ్ అభినందించారు, విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతులుగా ఎదగాలని, తల్లితండ్రుల పట్ల గౌరవం, బోధించే ఉపాధ్యాయుల పైన గౌరవం, కోటి విద్యార్థుల పట్ల స్నేహం, సహాయ సహకారాల వంటి గుణాలను పెంపొందించుకోవాలన్నారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని తల్లిదండ్రులు పోలగాని సంపత్ గౌడ్, శో,భారాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## చైనా మాంజా తో గాలిపటాలు ఎగరవేయవద్దు.!

## మనుషులకే కాదు జంతువులకు,పక్షులకు సైతం ప్రమాదకరం

### సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సూచన



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్) : సంక్రాంతి పండుగ అంటేనే గాలిపటాలు ఎగరవేసి, చిన్న పెద్ద తేడా లేకుండా కేరింతలు కొడుతూ, ఎదుటివారి గాలిపటాలను తెగ్గొట్టాలన్న తాపత్రయంతో యువత ప్రమాదకర చైనా మాంజాను వాడడం జరుగుతుంది, వాటి విక్రయాలను, ప్రభుత్వం నిషేధించింది, చైనా మాంజా తో మనుషులకే కాదు, జంతువులకు, పక్షులకు సైతం ముప్పు వస్తుందని అన్నారు వాటితో ఎగరేసిన గాలిపటాల తెగిపడిన దారాలు చెట్లు కొమ్మలు విద్యుత్ తీగల కు భవనాలపై పడుతున్నాయి వాహనాలపై వేగంగా వెళ్లే వారికి తాకడంతో గాయపడుతున్నారు, చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి, సన్నగా దృఢంగా ఉండే ఈ దారాన్ని చేతులతో పండ్లతో తెంచే ప్రయత్నం చేస్తే కూడా ప్రమాదమే అలాగే చైనా మాంజా వల్ల పక్షులు, మానవులకు ప్రమాదం ఉంది కాబట్టి యాదాద్రి జిల్లా యువత చైనా మాంజను వాడకూడదని తెలిపారు, సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



## ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారంకై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

### ::: ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు ఆశా వర్కర్ల వినతి

మిర్యాలగూడ , జనవరి 11:- (వార్త మిర్రర్) : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు దాయనంద్ లు డిమాండ్ చేశారు. శనివారం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్లకు నిర్ణీత వేతనం రూ.18,000లు ఇవ్వాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రూ.50 లక్షల ఇన్సూరెన్స్ అవకరం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని పెన్షన్ జీతంలో సగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో కమిషనర్ ఇచ్చిన హామీల ప్రకారం సంవత్సరానికి 20 రోజుల సెలవు ఇవ్వాలని ఆదివారం పండుగ రోజులలో సెలవు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రసూతి సెలవులు ఆరు నెలలు ఇవ్వాలని, నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలన్నారు. బకాయిలు ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు, పరిష్కారం కోసం అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఆశావర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మహేశ్వరి, పద్మ, లక్ష్మీ, జయమ్మ, సరితా, శారద, కళావతి, విఘ్నేశ్వరిలున్నారు.

# దారులన్నీ పల్లెలకే..

**అనుమతించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ మీదుగా రెండు రోజుల్లో లక్షా 50 వేల వాహనాలు వెళ్లినట్లు టోల్‌గేట్ ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. ఒక్క శనివారం రోజే 90,000 వాహనాల్లో ఏపీవైపు ప్రజలు వెళ్లారు. బీబీనగర్ మండలం గూడూరు, జోగుళాంబ గద్వాల జిల్లాలోని పుల్లూరు, మెదక్ జిల్లా తూప్రాన్ టోల్‌ప్లాజాల వద్దా భారీగా వాహనాల రద్దీ కనిపించింది.**

### 32 కిలోమీటర్ల ప్రయాణానికి 3 గంటలు

పెద్దఅంబర్‌పేట నుంచి చౌటుప్పల్ వరకు 32 కిలోమీటర్ల మార్గంలో ప్రయాణానికి మూడు గంటల సమయం పట్టిందని ఓ ప్రయాణికుడు వాపోయారు. అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటంతో వాహనాలు నెమ్మదించాయి. ట్రాఫిక్ సాఫీగా సాగేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు స్వయంగా రంగంలోకి దిగి ట్రాఫిక్ క్రమబద్ధీకరణను పర్యవేక్షించారు. చౌటుప్పల్, సూర్యాపేట పట్టణంలో ఎన్‌హెచ్-65పై ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నందున ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. గత ఏడాదితో పోల్చితే ఏపీ వైపు వెళ్లే వాహనాల సంఖ్య 30% పెరిగినట్లు పోలీసు అధికారులు పేర్కొన్నారు. వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది కలగకుం డా పకడ్బందీ ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. పండుగ సందర్భంగా సికింద్రాబాద్ పరిసరాల నుంచి చర్లపల్లి టెర్మినల్‌కు వెళ్లి వచ్చేందుకు ఆర్టీసీ 146 సీటీ బస్సులను నడుపుతోంది. ఇక పండుగ కోసం రెండు నెలల ముందుగానే రైళ్లలో వెళ్లడానికి రిజర్వేషన్ కోసం ప్రయత్నిస్తే దొరకకపోవడంతో ప్రయాణికులకు అవస్థ లు తప్పడం లేదు. మరోవైపు.. నిబంధనలు ఉల్లంఘి స్తూ తిరుగు తున్న 250కిపైగా ప్రైవేటు బస్సులు, ఇత ర వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ తెలిపారు.

# ఘనంగా ఐరా గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవం





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 11 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జయ భూమి వెంచర్ లో ఉన్న ఐరా గ్లోబల్ స్కూల్ వారి ప్రథమ వార్షికోత్సవం శనివారం స్కూల్ యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుని స్కూల్ చైర్మన్ నీలాల శ్రీకాంత్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చూపరులను అలరించాయి . ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ..విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఉల్లాసం కలిగించే విధంగా ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన స్కూల్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర్వి నరసింహ గౌడ్, నాయకులు బొడిగె బాలకృష్ణ గౌడ్, కాలనీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ కొట్టం రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



దేవరకొండ జనవరి 11 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో శనివారం నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ 104 ఏ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ డిస్ట్రిక్ట్ ట్రెజరర్ శబరి నాథ్ హాజరయ్యారు. అనంతరం ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు విజేతలతో పాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న 20 మంది మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ ముగ్గుల పోటీలలో బహుమతులను అందజేస్తున్న వారు శ్రీ సాయి లేడీస్ కార్నర్ కొంచెం అనురాధ సహకారంతో ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల సహకారం అందజేశారు. ఈ ముగ్గుల పోటీలలో మొదటి విజేతగా లెండాల వీణ ద్వితీయ విజేతగా వీరమల్ల ఉమాదేవి తృతీయ విజేతగా ఎం.శ్రీదేవి లు బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐపిసి బెలిదే మాధవి డిస్టిక్ ఇంచార్ కొండూరు శోభన్ బాబు రీజన్ చైర్మన్ బచ్చు సతీష్ ప్రజెంట్ సెక్రెటరీ నీల సంజీవ్ కుమార్ ఆర్ఇసి ఆలంపల్లి పద్మ జెడ్ సి లు నీల బిక్షమయ్య గందే మహేష్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదేల్ల వెంకటేశ్వర్లు వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల సహదేవ్ కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసులు కోశాధికారి ఇడుపుల పుల్లయ్య వాసవి క్లబ్ గ్రేటర్ దేవరకొండ అధ్యక్షులు గుమ్మడవెల్లి మహాలక్ష్మి కార్యదర్శి వీరమల్ల భాగ్యమ్మ కోశాధికారి షీలా చంద్రకళ వాసవి మహిళలు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు**

**విజేతలకు బహుమతులు అందజేసిన లయన్స్ క్లబ్ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సభ్యులు:: తెలుగువారి రంగుల లోగిలి సంక్రాంతి**





దేవరకొండ జనవరి 11 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణం ముత్యాలముగ్గులతో మురిసింది. దేవరకొండ పట్టణంలో లయన్స్ క్లబ్ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది. దేవరకొండ పట్టణంలో శనివారం నాడు స్థానిక కోదండ రామాలయ దేవాలయంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు మహిళలు ఆసక్తిగా పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర వారు ఉమ్మడిగా నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలలో భాగంగా పట్టణంలో ని మహిళలు తరలివచ్చారు. ఈ పోటీలలో భాగంగా మహిళలు చక్కని రంగవల్లులతో ముగ్గులు వేయడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలలో దాదాపుగా 60 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ పోటీలు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం లో నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వసుకుల సత్యనారాయణ, లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శిరాందాసు శివ పార్వతి ఎంతో ఆసక్తికరంగా సాగిన ఈ ముగ్గుల పోటీలలో మొదటి విజేత గా గెలుపొందిన వారికి డిన్నర్ సెట్, రెండో విజేతకు మిక్సర్ గ్రైండర్, మూడవ విజేతకు రైస్ కుక్కర్ ను అందజేయగా లయన్స్ క్లబ్ సభ్యులు ముగ్గుల పోటీలలో టాప్ -10 లో ఉన్నవారికి కన్సిలేషన్ బహుమతులు అందజేయగా మిగతా వారికి కూడా బహుమతులను అందజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఈ ముగ్గుల పోటీలో పాల్గొనేందుకు పట్టణంలోని మహిళలు చాలా ఆసక్తిగా పాల్గొనగా ఈ సంవత్సరం కళాశాల విద్యార్థులు కూడా పాల్గొన్నారు అని ఆమె తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఏట నిర్వహించే ఈ ముగ్గుల పోటీలు మన భారతీయ హిందూ సంస్కృతిలో సంక్రాంతి పండుగకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. ఈ సంప్రదాయంలో ముగ్గురు వేయడం అనేది మంచి సంస్కృతిగా నిలుస్తుందని మహిళలు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనడం అభినందనీయమన్నారు. మహిళలకు ఈ ముగ్గుల పోటీలు ఎంతో దోహదపడతాయని వారికి మరింత నైపుణ్యతకు దోహదపడతాయని ఆమె తెలియజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు లయన్స్ క్లబ్ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని తెలుగువారి రంగుల లోగిలి సంక్రాంతి అని సంక్రాంతి పండుగ సంప్రదాయాలకు సంస్కృతికి పరిరక్షణ అని ఆయన అన్నారు. ఏం ముగ్గుల పోటీలను సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించడం గొప్ప విషయం అని మహిళలు ఈ పోటీలలో ఎంతో చురుగ్గా పాల్గొని విజేతలుగా నిలిచారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు

కార్యక్రమ నిర్వాహకులు చైర్మన్ రేఖా రెడ్డి వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వనజ వైస్ ప్రెసిడెంట్ వనం యాదమ్మ మాజీ ప్రెసిడెంట్ ఉషారాణి డిసి చెరుపల్లి జయలక్ష్మి ఎంసిఎఫ్ గాజుల రాజేష్ డి సి వనం శ్రీనివాస్ రుక్మా రెడ్డి వివేకానంద ఒకేషనల్ కాలేజీ కరస్పాండెంట్ మల్లికార్జున స్ఫూర్తి క్లబ్ సెక్రటరీ సరిత బాలరాజు శేరిపల్లి ఎల్లయ్య లకు మారపు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## చైనా మాంజా వాడొద్దని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సూచన

శంకర్‌పల్లి , జనవరి :11:( వార్త మిర్రర్) : శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో చైనా మాంజా వాడొద్దని కమిషనర్ శ్రీనివాస్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో 13వ తేదీ ఉదయం యూత్ ఆర్గనైజేషన్ వారు నిర్వహిస్తున్న కైట్ ఫెస్టివల్ కార్యక్రమంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. కొందరు చైనా మాంజా వాడటంతో గత ఏడాది పలువురికి మెడకు చుట్టుకొని గాయాలయ్యాయని ఆయన పేర్కొన్నారు. మన సంతోషం కోసం మరొకరి జీవితంలో విషాదం నింపవద్దన్నారు. పతంగులు ఎగురవేసేందుకు చైనా మాంజా వాడొద్దని సూచించారు.





# వై టి పి ఎస్ నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు

మిర్యాలగూడ జనవరి 11:-(వార్తమిర్రర్) : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర జెన్కో డైరెక్టర్ అజయ్ కుమార్ త్వరలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కింద భూములు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాల సభ్యులకు ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చే తీపి కబురు ఇవ్వనున్నట్టు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. వారిని హైదరాబాద్ లో ఎమ్మెల్యే బిఎల్ఆర్ కలిసి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరినట్టు తెలిపారు. గత కొన్ని ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న మొదుగుకుంటతండా, కపూర్ తండా ఆర్ అండ్ ఆర్ కు చెందిన వారికి 133 ఉద్యోగాలకు అతిత్వరలో తీపి కబురు ఇవ్వనున్నట్టు తెలిపారు. భూములు కోల్పోయిన వారికి ఆర్ఓఆర్లకు సంబంధించిన ఉద్యోగాల భర్తీ గురించి చర్చించారు.



## ఐఐటి త్రినిటీ విద్యాసంస్థలో ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి11 : చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఐఐటి త్రినిటీ విద్యాసంస్థలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ముగ్గులపోటీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ ఉజ్జని మంజుల పాల్గొన్నారు. తనంతరం మాట్లాడుతూ మనం మన ఇళ్లల్లో రోజు ముగ్గు వేసి సంక్రాంతి పండగకు ఈ వారం రోజులు భోగి మంటలు,విశేషాన్ని గురించి వివరించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ముగ్గుల పోటీలో గెలుపొందిన ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు బహుమతులు అందించారు.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య కాసర్ల మంజుల కామిశెట్టి శైలజ త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఉజ్జని మంజుల విద్యాసంస్థల చైర్మన్ కేవీపీ కృష్ణారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వామి వివేకనంద జయంతి వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 11 : స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని త్రినీటి విద్యాసంస్థల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు, పాల్గొనడం జరిగింది. తనంతరం గాంధీ గ్లోబల్ ట్రస్ట్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య హాజరై ప్రతి ఒక్క విద్యార్థి స్వామి వివేకానంద బోధనలు చదవాలని,స్వామి వివేకానంద అంతర్జాతీయ వేదికల పైన అనర్గళంగా భారతీయ సంస్కృతి,సాంప్రదాయాల గురించి ప్రసంగించేలా ప్రతి ఒక్క విద్యార్థి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జని మంజుల, విద్యాసంస్థల చైర్మన్ కేవిబి కృష్ణారావు, కౌన్సిలర్లు కాసర్ల మంజుల,కామిశెట్టి శైలజ గుప్తా,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 11 :( వార్త మిర్రర్ ): నారాయణపూర్ మండల పద్మశాలి చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేయడం జరిగింది.నాయకులు మాట్లడుతు గౌరవ ప్రవేశపెట్టిన పథకాలు నేతన్నకు చేయూత ద్వారాత్రిఫ్ట్ పండు పథకం 24నెలలు చేనేత బంధు పథకం ద్వారా 59 సంవత్సరాలు లోపు ఉన్నవారు మరణించినచో ఎల్ఐసి ద్వారా ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా 59 సంవత్సరాలు దాటిన తరువాత వయస్సుతో నిమిత్తం లేకుండా 5 ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా మరియు నేతన్నకు భరోసా పథకం కింద జియో ట్యాగ్ సభ్యుడికి ప్రతి సంవత్సరం 18 వేల రూపాయలు అనుబంధ సభ్యుడికి 6000 రూపాయలు ఇవ్వడానికి జీవో విడుదల చేయడం జరిగింది. కావున ఈ పథకాల అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేనేత మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ.ఈ కార్యక్రంలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

**జాతీయ యువజన దినోత్సవంగా ఘనంగా జరుపుకోవాలి**

**స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన స్వామి వివేకానంద జయంతి పర్వదినాన్ని భారతీయులు ఘనంగా నిర్వహించుకోవాలి, ప్రతి సంవత్సరం జాతీయ యువజన దినోత్సవం గా ఘనంగా జరుపుకోవాలి, స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రాలకు సంబంధించి, సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త వివేకానందుడు అని తెలిపారు, ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిమంత్రాలు. ఇప్పటికీ యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయి. 19వ శతాబ్దపు చివర్లో హిందూ మతాన్ని ప్రపంచంలోని ప్రధాన మతాలలో ఒకటిగా నిలిపిన ఘనత స్వామి వివేకానంద అని అన్నారు, సంస్థాన్ నారాయణపురంలో జరిగే వివేకానంద జయంతి సందర్భంగా జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

# పౌల్ట్రీ ముసుగులో మత్తు పదార్థాల ఉత్పత్తి
# కోళ్ల దాన వ్యాపారం నెపంతో అల్ప్రాజోలం దందా

**ప్రకాశం జిల్లా దర్శి కేంద్రంగా సాగుతున్న వ్యాపారం**

**ఆల్ఫాజోలం తయారీ కేంద్రం గుట్టు రట్టు చేసిన తెలంగాణ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్**

**రూ.55లక్షల అల్ప్రాజోలం, ముడిసరుకు, తయారీ సామాగ్రి స్వాధీనం**

**ఇద్దరు నిందితుల అరెస్టు... జ్యుడీషియల్ కస్టడీకి తరలింపు**



మిర్యాలగూడ, జనవరి 11:-(వార్తమిర్రర్) : తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక నుండి రాష్ట్రానికి అక్రమంగా సరఫరా అవుతున్న అల్ప్రా జోలం దందాకు చెక్ పెట్టాలని గత కొద్ది నెలలుగా పటిష్ట నిఘాతో, పకడ్బందీ వ్యూహంతో ఉన్న తెలంగాణ ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి స్టేట్ టాస్క్ ఫోర్స్ తో ఎక్కడికక్కడ ఆల్ప్రాజోలం తయారీ సరఫరా చేస్తున్న ముఠాలపై దాడులు చేయిస్తూ అల్ప్రాజోలం సరఫరాకు చెక్ పెడుతూ ఉన్నారు. ఈ క్రమంలో గతంలో ఘట్కేసర్, బోధన్, కామారెడ్డి, నిజామాబాద్ ప్రాంతాలకు అల్ప్రజూలం సరఫరా చేస్తున్న ముఠాల గుట్టు రట్టు చేసి వారిని కటకటాల వెనక్కి పంపారు. అరెస్టయిన రాజశేఖర్ రెడ్డి, వంటేరు కృష్ణ చైతన్యలను శనివారం మిర్యాలగూడ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపుతూ ఆదేశించారు. అదేవిధంగా ఆంధప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణకు అల్ప్రాజోలం సరఫరా చేస్తున్న ముఠాపై గత కొంతకాలంగా నిఘా పెట్టిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్, ఎస్ టి ఎఫ్ బృందాలు ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా దర్శి తాలూకా కేంద్రం నుండి తెలంగాణకు కారులో రవాణా చేస్తున్న అల్ప్రాజోలం మత్తుపదార్థాన్ని పకడ్బందీ సమాచారంతో మిర్యాలగూడలో పట్టుకొని నిందితులను అరెస్టు చేశారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి ఆదేశాలతో ఎస్టిఎఫ్ ఏ టీమ్ ఎక్సైజ్ సూపరింటేండెంట్ అంజిరెడ్డి, సీఐ నాగరాజు లతో కూడిన బృందం శుక్రవారం దాచ్‌పల్లి అద్దంకి- నార్కట్ పల్లి రహదారిలో మిర్యాలగూడ చౌరస్తాలో తనిఖీలు చేపట్టారు. అద్దంకి నుంచి వస్తున్న మారుతి కారును తనిఖీ చేయగా అల్ప్రాజోలం మత్తుపదార్థాన్ని తెలంగాణకు తీసుకొని వస్తూ ఉన్న ముఠా పట్టుబడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా దర్శి తాలూకాలోని ఉమామహేశ్వరం ప్రాంతానికి చెందిన రాజశేఖర్రెడ్డి కెమికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని ఉపాధి కోసం గత కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్కు వచ్చి స్థిరపడినాడు. హైదరాబాదులో పనిచేసుకుంటూనే తన విలాసవంత జీవితానికి సరిపడా డబ్బులను సులువుగా సంపాదించాలని లక్ష్యంతో తన గ్రామంలో పౌల్ట్రీ ఫారాన్ని స్థాపించి, పౌల్ట్రీ వ్యాపారం ముసుగులో అల్ప్రాజోలం తయారీ యూనిట్ ని ఏర్పాటు చేసి అల్ప్రాజోలం తయారీకి తెరలేపినాడు. అప్పటినుండి తయారైన అల్ప్రజోలాన్ని తెలంగాణ, ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నాడు. తెలంగాణకు సరఫరా అవుతున్న అల్ప్రాజోలంకి చెక్కు పెట్టాలని గత కొంతకాలంగా పటిష్ట కార్యాచరణతో ఉన్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ తెలంగాణకు సరఫరా అవుతున్న అన్ని మార్గాలు, అన్ని ముఠాలపై పటిష్ట నిఘాను ఏర్పాటు చేయగా రాజశేఖర్ రెడ్డి ప్రకాశం జిల్లా దర్శి తాలూకాలోని ఉమామహేశ్వరం కేంద్రంగా అక్రమ వ్యాపారాన్ని సాగిస్తున్నల్ విషయం విశ్వసనీయ సమాచారంతో గత కొంతకాలంగా నిందితుడి కదలికలపై కన్ను వేసి ఉంచగా శనివారం నిందితుడు ప్రకాశం జిల్లాలోని, యూనిట్లో తయారైన అల్ప్రాజోలంను తన కారులో తీసుకువస్తుండగా మిర్యాలగూడలో పట్టుకున్నారు. వెంటనే తెలంగాణ ఎక్సైజ్ స్టేట్ టాస్కోర్స్ బృందాలు ప్రకాశం జిల్లా దర్శి తాలూకాలోని ఉమామహేశ్వరంలో ఉన్న నిందితుడి కోళ్ల ఫారం ముసుగులో నడుపుతున్న అల్ప్రాజూలం అక్రమ యూనిట్ పై దాడి చేయగా ప్గత కొంతకాలంగా నిందితుడు చేస్తున్న అక్రమ దందా గుట్టు రట్టయింది. ప్రకాశం జిల్లా దర్శి తాలూకా ఉమామహేశ్వరంలో రాజు చెరువు సమీపంలో పౌల్ట్రీ ఫారం ముసుగులో నిందితుడు నడుపుతున్న అల్ప్రాజోలం యూనిట్ యంత్ర సామాగ్రిని, ముడి సరుకును రాష్ట్ర ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ బృందాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది దాడుల్లో రూ. 55 లక్షల విలువైన 5.35 కేజీల ఆల్ఫాజోలం స్వాధీనం చేసుకున్నారు.

# 51 జీవోను రద్దు చేయాలని గ్రామపంచాయతీ ఉద్యోగుల వినతి

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పంచాయతి రాజ్ శాఖ మంత్రి లకు పాలాభిషేకం





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 11 : గ్రామపంచాయతీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతినెల జీతాలు చెల్లించేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు అంద జేయాలని సిఎస్ కు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసినందుకు గాను ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన గ్రామపంచాయతీ ఉద్యోగులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ%శీ% విడుదల చేసిన 51 జీవోను రద్దు చేయాలని, ఇట్టి విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మాకు న్యాయం చేయగలరని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ మీ సమస్యలు తప్పకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి 51 జీవో పై ముఖ్యమంత్రితో చర్చిస్తామని తెలిపినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కారోబార్లు. అనంతరం మండల పరిషత్ ఆఫీస్ ఆవరణలో సిఎం రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు సీతక్క లకు పాలాభిషేకం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నాయకులు ఆకుల కిరణ్ రెడ్డి, ప్రశాంత్, శంకర్, జగిత్యాల మండలం అధ్యక్షులు భరణి, గంగాధర్, ఈ.గంగాధర్, సురేందర్, గంగాధర్, శ్రీనివాస్, కైలాసం, గోపాల్, సాగర్, సత్తవ్వ, రాయికల్ మండల అద్యక్షుడు మైపాల్, జలంధర్, ఎం.శ్రీనివాస్, బత్తుల శంకర్, ప్రశాంత్, నరేష్, జస్వంత్, బుగ్గారం మండలం నుంచి మధుసూదన్, నైజాం, నహీం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణయ్ హత్య కేసులో ప్రధాన నిందితుడి బెయిల్ కోసం నకిలీ ష్యూరిటీలను అందజేసిన ముగ్గురు అరెస్ట్



మిర్యాలగూడ జనవరి 11:- (వార్తమిర్రర్) : మిర్యాలగూడ పట్టణంలో సంచలనం సృష్టించిన అమృత పి.ప్రణయ్ కుమార్ హత్య కేసులో నేరస్థుడైన ప్రధాన నిందితుడు, విచారణ ఖైదీ బిహార్ రాష్ట్రానికి చెందిన సుభాష్ శర్మ బెయిల్ విషయంలో నల్లగొండ ఎస్సి, ఎస్టీ కోర్టులో నకిలీ ష్యూరిటీ పేపర్లు ఇచ్చిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు తెలిపారు.శనివారం రాత్రి స్థానిక పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరంలో మిర్యాలగూడలో జరిగిన సంచలన ప్రణయ్ మర్డర్ కేసులోని ప్రదాన నిందితుడు బిహార్ రాష్ట్రమునకు చెందిన సుభాష్ శర్మ కేసు విషయంలో గత 8 సంవత్సరాలుగా న్యాయాదికారులతో సమన్వయం చేసుకొని కేసును కోర్టులో విచారణ చేస్తున్నామన్నారు. గతంలో రెండు సార్లు సదరు సుభాష్ శర్మకు బెయిల్ వస్తే, విచారణకు ఆటంకం కలుగుతుందని పోలీసు శాఖ నుండి బెయిల్ ఇవ్వకూడదని కోర్టువారిని కోరగా వారు అతని బెయిల్ రద్దుచేసి విచారణ నడిపిస్తున్నామన్నారు. ప్రస్తుతం కేసు తుది దశకు వచ్చిందని, 2024 నవంబర్ మాసంలో సదరు అండర్ ట్రయల్ ప్రిజనర్ సుభాష్ శర్మ తన బెయిల్ కోసం రాష్ట్ర హైకోర్టును సంప్రదించగా కోర్టు వారు అతనికి బెయిల్ మంజూరు చేస్తూ, పై మర్డర్ కేసు విచారణ జరుగుచున్న కోర్టులో ష్యూరిటీలు పెట్టి బెయిల్ పొందవచ్చని ఉత్తర్వులు ఇవ్వగా. ఆ విషయాన్ని లాయర్ ద్వారా తెలుసుకున్న క్రింద తెలిపిన మొదటి నిందితుడు ష్యూరిటీ పత్రాలను తాను సమకూర్చుతానని చెప్పి మిగతా ఇద్దరు నేరస్తులతో కలసి సూర్యాపేటలో ఖాళీ ఫారాలను కొని పాములపహాడ్ గ్రామ పంచాయతీ ఆఫీసు స్టాంపులను తయారు చేయించి వాటితో నఖిలి ష్యూరిటీ పేపర్లు తయారు చేసి నల్లగొండ కోర్టు లో ప్రదాన నిందితుడు సుభాష్ శర్మ బెయిల్ కోసం ష్యూరిటీ ఇవ్వగా ఆ కేసును విచారణ చేస్తున్న నల్లగొండ జిల్లా ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కోర్టు ష్యూరిటీ కాగితాలను వెరిఫికేషన్ కొరకు పోలీసు వారికి పంపగా వాటిపై అనుమానం కలిగిన పోలీసు వారు ఉన్నత అధికారుల ఆదేశాలతో వేములపల్లి, మాడుగులపల్లి పోలీసుల ద్వారా విచారణ జరిపించగా పాములపహాడ్ గ్రామానికి ఆ గ్రామ కార్యదర్శి మున్నా సైదులు అవి నఖిలీ పత్రాలు అని అవి అతను జారీచేయలేదని చెప్పాడన్నారు. తదుపరి గ్రామ కార్యదర్శి మున్నా సైదులు వేములపల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా, వేములపల్లి స్టేషన్ నందు 240/2024 సెక్షన్ లో కింద 61 (2), 318 (4), 336 (3), 304 (2), 238 ఆఫ్ బిఎన్ఎస్-2023 లో కేసు నమోదు చేసుకొని విచారణలో భాగంగా వేములపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన నిందితులను పట్టుకుని విచారణ చేయగా అందులో మొదటి నిందుతుడు నల్లగొండ జిల్లాలో సుమారు 21 దొంగతనాలు చేసి జైలుకు వెళ్ళివచ్చినాడు తెలిపారు. నిందితులు 2022 వ సంవత్సరంలో నారాయణపురం పోలీసు స్టేషన్లో ఒక మర్డర్ కేసు విషయంలో కూడా ష్యూరిటీ పెట్టగా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు 686/2022 సెక్షన్ల క్రింద 417, 420, 468, 471 రీడ్ విత్ 34 ఐపిసి కింద నమోదు అయ్యి ప్రస్తుతం కోర్టు విచారణలో ఉన్నదన్నారు.నకిలీ సూరిటీ పత్రాలు తయారు చేసిన నిందితులు కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన వంగాల సైదులు అలియాస్ గణేష్ , మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామాలకు చింతచెర్ల దేవయ్య, ముక్కామాల మల్లేష్ లను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్టు ఆయన తెలిపారు. సమావేశంలో రూరల్ సీఐ కె. వీరబాబు, వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు ఉన్నారు.



# సౌదీలో సంక్రాంతి సందడి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 11 : ఇసుక ఎడారులు అయితే ఏమి, కోడిపందేలు లేకున్నప్పటికీ మామిడి తోరణాలు, పసుపు కుంకుమలు, ముత్యాల ముగ్గులు, భోగి మంటలు, పిండి వంటలు, సంప్రదాయిక నూతన వస్త్రాల వ య్యారాలతో ఎడారినాట తెలుగు ప్రవాసీయులు సంక్రాంతి సందడి చేశారు. సౌదీ అరేబియాలోని దమ్మాం నగరంలో తెలుగు ప్రవాసీ సంఘమైన (సౌదీ అరేబియా తెలుగు అసోసి యేషన్) 'సాటా' ఆధ్వర్యంలో శుక్రవారం 10 జనవరి 2025 నాడు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా జరిగిన సంక్రాంతి సంబరాలు ఆట పాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్నంటాయి. ఎక్కడో పరాయి గడ్డపై అందునా అరబ్బు దేశంలోనూ తెలుగు తనం ఉట్టిపడేలా సంక్రాంతి జరుగుతుందని తాను కలలో కూడా ఉహించలేదని హాజరైన ముఖ్య అథితులు అన్నారు. మొత్తం సౌదీ అరేబియాలోనే దమ్మాంలో సాటా బృందం ఏటా నిర్వహించే సంక్రాంతి ఉత్సవాలు ఒక మైలురాయి అని విభిన్న సంస్కృతుల సమ్మేళనమే సాటా అని సాటా అధ్యక్షుడు పేర్కొ న్నారు. వైవిధ్యభరిత, ఉత్తేజభరిత ఉల్లాసవంతమైన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ముఖ్య అతిథులుగా గల్ఫ్ కన్వీనర్ మంద భూమరెడ్డి, పెప్సీ రాజు కచ్చకాయల మోహన్, లక్ష్మి నారాయణ, చెన్నం శెట్టి శ్రీనివాస్, కొల్లూరు రాజిరెడ్డి, ఆకుల ఆదిరెడ్డి, బాలరాజు, సతీష్, ఫారుక్, చరణ్, శ్యామ్, మోహిద్ పాష పాల్గొనడం జరిగింది.





**హైదరాబాద్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మణికొండ బ్రాంచ్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యం లో స్కూల్ స్టాఫ్ మరియు పేరెంట్స్ తో కలిసి సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు**



## ఆర్థిక సహాయం అందజేసిన బండమీద కిరణ్

సంస్థాన్ నారాయణపురం జనవరి 11:(వార్తమిర్రర్) సంస్థాన్ నారాయణపురం మండలం పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్నా నూకం శివగంగా భర్త జంగయ్య కుమా రుడు రామ్ చరణ్ కు ఆరోగ్యం బాగలేదని తెలుసుకొని బిజెపి మండల నాయకులు బం డమీది కిరణ్ కుమార్ వారికి 5000 రూ ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో బండ మీది రాజు నక్క రమేష్ గంజి సునీల్,ఈదుల రాకేష్,పున్న స్వామి,బొమ్మ కంటి మహేష్ కుక్కల కిరణ్,ఈదుల సతీష్,జాల నరసింహా,బొమ్మకంటి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ అడిషనల్ ఎస్పీని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

దేవరకొండ జనవరి 11 వార్త మిర్రర్ : దేవరకొండ ఇటీవల డి.ఎస్.పి స్థాయి నుంచి ఏఎస్పి స్థాయి దేవరకొండ పోలీస్ స్టేషన్ కు పెంచిన సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్పి మౌనిక మేడం ని కలిసిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య రాష్ట్ర అధికార ప్రతినిధి ముదిగొండ ఎల్లేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు జిల్లా కార్యదర్శి ఆరెకంటి యేసయ్య దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జి పోత్తేం సహదేవుడు దేవరకొండ కన్వీనర్ ఎర్ర యాదగిరి దేవరకొండ నియోజకవర్గ అధికార ప్రతినిధి సీతయ్య మాతంగి శ్రీను పొట్ట ప్రభు ఆడెపు సతీష్ ఏఎస్పీ గారికి పూల మొక్కను బహుకరించి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కొండ మల్లేపల్లి అధ్యక్షులు అన్నే పాక సంజీవ గుడిపల్లి మండల అధ్యక్షుడు వంశీ యువసేన నాయకులు ముత్యాలు అందుగుల ముత్యాలు దున్న ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 11.... సికింద్రాబాద్ అసెంబ్లీ సీతాఫల్మాండి డివిజన్లోని బీదల బస్తీలో మేకల కీర్తీహర్షకిరణ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళలకు ఘనంగా ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగినది. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ముగ్గులను వేశారు. దాదపుగా 100 మంది మహిళలు ఈ పోటీలలో పాల్గొనడం జరిగినది. ముగ్గురిని విజేతలు గా ఎంపిక చెసి వారీతో పాటు పోటీలో పాల్గొన్న అందరికీ బహుమతులను నిర్వాహకులు మేకల కీర్తి హర్షకిరణ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకలసారంగపాణి, రాచవల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, డివిజన్ మాజీ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, భాస్కర్ గిరి, బిజెపి డివిజన్ అధ్యక్షులు ఇవి నరేష్ , అనిత, అనూష, నాగమల్లేశ్వరి, కళావతి, నాగరాణి, సతీష్ ముదిరాజ్, ముఠా గణేష్, రాజేష్ ముదిరాజ్, సింహాచలం బాబు, శైలజ, సరిత, మేరీ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు. కన్ను పండుగగా జరిగిన ఈ కార్యక్రమం లో మహిళలూ ఎంతగానో ఆనందించారు. ఇలా అక్కాచెల్లెలు ఇంత భారీ ఎత్తున వచ్చి పాల్గోవడం ఎంతో సంతోషంగా ఉంది అని మేకల కీర్తి హర్ష కిరణ్ అన్నారు,సంక్రాంతి అంటే నే రంగురంగుల ముగ్గులు , పిండి వంటలు, గాలిపటాలు , గంగిరెద్దులూ ఇలా అన్ని కలబోసిన మన తెలుగు పండగ అని మేకల కీర్తి అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ముమ్ముందు ఇంకా ఎన్నో నిర్వహిస్తాము అని తెలియచేశారు. సంతోషకరమైన వాతావరణంలో ముగ్గుల పోటీ నిర్వహించడం అందు లో దేశభక్తికి సంబంధించిన, కాలుష్య వాతావరణం , పర్యావరణానికి సంబంధిం చిన సంక్రాంతి ముగ్గులు వేసిన ముగ్గురికి విజేతలకు ప్రత్యేకమైన బహుమతులు అం దించడం జరిగింది. పాల్గొన్న అందరికీ శ్యాంసుందర్ గౌడ్ బహుమతులను అందజేశారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు.. అనంతరం విజేతలకు బహుమతులు అందజేత

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి.వై.ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో నల్గొండ లోని శివాజీ నగర్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి మల్లం .మహేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ముగ్గులు, క్రీడల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. డి.వై.ఎఫ్.ఐ గా అందరికీ విద్య ఉపాధి కల్పించాలని పోరాటాలు నిర్వహిస్తూనే, పండుగ సందర్భంగా మహిళల సృజనాత్మకతను వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు నిర్వహించి వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. యువతకు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగిన సభలో యూత్ డిక్లరేషన్ ప్రకటించారు. యువత స్వయం ఉపాధి పొందే విధంగా 10 లక్షల వడ్డీ లేని రుణం ఇస్తామన్నారు అదేవిధంగా నిరుద్యోగ భృతి 4000 రూపాయలు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా హామీలను అమలు చేయడం లేదన్నారు. హామీల అమలు కోసం డివైఎఫ్ఐ యువతను అంతా ఏకం చేసి పోరాటం నిర్వహిస్తామన్నారు అనంతరం ముగ్గుల పోటీల పాల్గొన్న అందరికీ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలకు మొదటి , రెండవ , తృతీయ బహుమతులు, పాండురంగ టెక్స్టైల్స్ , కన్సలేషన్ సి.కే హాస్పిటల్ వారు అందజేశారు. ముగ్గుల పోటీలో 100 మంది మహిళలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి డి.వై.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల.నరేష్ మరియు బాతుక. సత్తయ్య అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వేదశ్రీ శ్రీనివాస్, డి.వై.ఎఫ్.ఐ జిల్లా




సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్ మాజీ కౌన్సిలర్ ఎండి .సలీం, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి కోట్ల. అశోక్ రెడ్డి , డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు పాలాది కార్తిక్, పట్టణ ఉపాధ్యక్షులు కార్లపూడి రాము, అవులగిరి, రవీందర్, పూర్ణలకిషన్, కుమార్, నాయకులు గణేష్, మహేష్, షరీఫ్, మధుసూదన్ రెడ్డి, పల్లెబోయిన చంద్రకల, కార్లపుడి నవ్య,అంకిత, కావ్య, సరయు, స్వప్న,సరిత,రాధిక, నిహారిక, గీత, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ప్రతీ బస్తీకి బాసటగా నిలుస్తాం

### దాసు సురేశ్ , వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ రాజ్యాధికార సమితి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్తీ బాటలో భాగంగా 89వ డివిజన్ బాపూనగర్ బస్తీలో స్థానికులు ఎదుర్కుంటున్న సమస్యలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమీషనర్ సహకారంతో పరిష్కరించడం జరిగిందని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ తెలిపారు. ఇందులో భాగంగా కొంతకాలంగా వెలగకుండా ఉన్న వీధిలైట్ల మరమ్మత్తు,కొత్త కరెంటు పోల్స్ ,డ్రైనేజీ సమస్యలు,వాటర్ సమస్యలు పూర్తిగా పరిష్కరించామన్నారు. వీటితో బాటు బాపూ నగర్ లోని పలువురికి వృద్ధాప్య పెన్షన్లు,ఉచిత కరెంట్ మంజూరు చేయించామని తెలిపారు.. శనివారం బస్తీ వాసుల సమక్షంలో హర్షధ్వానాలను మోగించారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు నివసిస్తున్నారనే ఈ విధమైన నిర్లక్ష్యం కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రతి బస్తీలో సమస్యలు పరిష్కరిస్తూ స్థానిక నాయకత్వాన్ని పెంపొందించే విధంగా గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా తాము ముందుకు కోనసాగుతామన్నారు.. గ్రేటర్ హైదరాబాద్ బస్తీ ప్రజలు వారి సమస్యలను బాగ్ లింగంపల్లి లోని బీసీ రాజ్యాధికార సమితి కార్యాలయ దృష్టికి తీసుకువచ్చి తక్షణ పరిష్కారం పొందాలని దాసు సురేష్ సూచించారు. బస్తీ బాటను దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్తున్న



గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు భండారి పద్మావతి, లక్ష్మీ , జ్యోతి ,రాధిక, ప్యారసాని దుర్గేష్, హేమ , శారద , మహేష్ , నాగరాజు మరియు సహకరిస్తున్న బస్తీ వాసులను దాసు సురేశ్ ప్రత్యేకంగా అభినందించారు..



## శ్రీనివాసపురం కాలనీలో ఘనంగా ముగ్గుల పోటీలు విజేతలకు బహుమతులను అందజేసిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

ఎల్బీనగర్, జనవరి 11: వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం, విజయదుర్గం మహిళా మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు నూతి శ్రీనివాసరావు, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, స్థానిక బిజెపి నాయకులు చంద్ర (చిన్న) యాదవ్, భార్గవ్, శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం, స్థానిక నాయకులు, మహిళా సంఘం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రప్రభ రిపోర్టర్ మాధవచారి జన్మదిన వేడుకలు

### వారిని శాలువతో సత్కరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్

వార్త మిర్రర్ శంషాబాద్ : శంషాబాద్ మండల ఆంధ్రప్రభ రిపోర్టర్ మాధవచారి వారి జన్మదినం సందర్భంగా శాలువా కప్పి,కేక్ కట్ చేసి నార్సింగ్ మార్కెట్ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ మరియు జుర్కి రమేష్ పటేల్ రిపోర్టర్స్ గోపాల్,శ్రీకాంత్, యాదయ్య, శ్రీనివాస్, మహేందర్ తదితరులు మాధవచారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అనేగౌని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారులకు మరియు నాయకులకు తెలియజేసి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ఆంధ్రప్రభ రిపోర్టర్ మాధవచారి కి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని భగవంతుని నుండి ఆశీర్వాదాలు కోరుకుంటున్నట్లు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు ఈ వేడుకలో ప్రతిభావంతులైన రిపోర్టర్లు,వివిధ ప్రముఖులు మాధవచారికి శుభాకాంక్షలు తెలియజేశారు.




# సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 1989వ సంవత్సరంలో వివేకానంద యువకేంద్ర ఏర్పాటు

### 34 సంవత్సరాలుగా వివేకానందుడి ఆశయ సాధనలో యువతని ఏకం చేయడం కోసం క్రీడల నిర్వహణ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 1989 వ సంవత్సరంలో వివేకానందుడి ఆశయ సాధనలో భాగంగా నాడు ఆనాటి యువత యువతరాన్ని ఏకం చేయడం కోసం ఏర్పాటు 10 మంది కలిసి ఏర్పాటు చేసిన వివేకానంద యువకేంద్ర, నాటి నుంచి నేటి వరకు వేలల్లో వివేకానంద యువకేంద్రలో పనిచేస్తూ, భారతీయ జనతా పార్టీ బలోపేతంకై కొందరు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖలనిర్వహణ లో కొందరు అఖిలభారత విద్యార్థి పరిషత్ సభ్యులుగా, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, తెలంగాణ సాధనకై, ఇన్ని సంస్థలు పనిచేస్తున్నాయంటే నాడు ఏర్పాటుచేసిన వివేకానంద యువ కేంద్ర బీజం అని చెప్పొచ్చు అలాగే నాటి నుంచి వివేకానంద యువ కేంద్ర ఆధ్వర్యంలో వివేకానంద జయ ంతి, వర్ధంతి కార్యక్రమాలలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు క్యారమ్స్, కబడ్డీ, క్రికెట్ క్రీడలను నిర్వహిస్తూ.! వివేకానంద యువ కేంద్ర కబడ్డీలో గాని క్రికెట్ లో గాని ఎన్నో మండల, జిల్లా స్థాయిలో అనేక పథకాలను సాధించిన వివేకానంద యువకేంద్ర సభ్యుల ఘనత, వివేకానంద యువ కేంద్ర సభ్యులుగా ఉన్న వారు ఎమ్మెల్సీగా జడ్పిటిసి గా సర్పంచ్ గా, రియల్ ఎస్టేట్ సంస్థల అధిపతులుగా, విద్యాసంస్థల నడిపే విద్యావేత్తలుగా, ఉపాధ్యా యులుగా, లాయర్లుగా ఉద్యోగస్తులుగా, రాష్ట్ర రాజకీయాల నుంచి గ్రామ రాజకీయాల వరకు వివేకానంద యువ కేంద్ర లో పనిచేసిన వారే ఉండడం విశేషం. వివేకానంద యువ కేంద్ర సభ్యుడు గ్రామంలో వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఇక నాటి నుండి గణేష్ నవరాత్రి ఉత్సవాలను, అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడంలో వివేకానంద యువ కేంద్ర గ్రామంలో ముందంజలో ఉంటుందని చెప్పొచ్చు, గత రెండు సంవత్సరాలు గా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను కూడా ఘనంగా నిర్వహించడంలో వివేకానంద యువ కేంద్ర దుర్గామాత సేవలను కొనసాగిస్తుంది, స్వామి వివేకానంద భవిష్యత్తు తరాలకు మార్గదర్శి వారి మాటల్లోనే బలమే జీవితం, బలహీనతే మరణం.. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్ప మనసున్న యువత ఈ దేశానికి కావాలి. అదే వివేకానంద యువకేంద్ర యొక్క లక్ష్యం..!



## తాటి చెట్టుపై మోకు జారి గీత కార్మికుడు బైరగోని యాదయ్య గౌడ్ మృతి



హనుమకొండ వార్త మిర్రర్ ప్రతినిధి : హనుమకొండలో పండుగ పూట గీతా గీత కార్మికుని కుటుంబంలో విషాదం. సాయంత్రం తాటికల్లు గీయడానికి 5- 30 నిమిషాలకు తాడిచెట్టు పై మోకు జారడంతో తాటి చెట్టుపైనే మృతి చెందిన బైరగోని యాదయ్య గౌడ్, ఈ సంఘటన తెలుసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి నాయకులు నాటి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ బైరగోని యాదయ్య గౌడ్ ని కోల్పోవడం బాధాకరమన్నారు, గౌడ్ అన్నలకు సేఫ్టీ మొక్కలు లేకనే ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు అని అన్నారు, ప్రభుత్వం తక్షణమే స్పందించి బైరగోని యాదయ్య గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయాలని తెలిపారు, సేఫ్టిమోకుల పంపకం ప్రభుత్వం వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి నాయకులు నాటి మల్లేష్ గౌడ్



## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలరించిన భజనలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 11 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామం లోని హనుమాన్ భజన మండలి వారు బండారి ముత్తయ్య సారధ్యంలో అంబారిపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం ను పురస్కరించుకొని శుక్రవారం రోజు సాయంత్రం ఘనంగా భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అల్లిపూర్ హనుమాన్ భజన మండలి అధ్యక్షులు అనుమల్ల మల్లేశం, బండారి ముత్తయ్య మరియు భజన మండలి సభ్యులు, మహిళలు, జగిత్యాల, చలిగల్ భజనపరులు పాల్గొన్నారు.



## ఘనంగా హైందవ శక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం లో చత్రపతి శివాజీ సేవా సమితి అధ్యక్షులు పురం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హైందవ శక్తి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని హిందూ బంధువులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలసాని లక్ష్మారెడ్డి, సురేష్ గౌడ్, రామకృష్ణ, నరేష్ గౌడ్, వివేకానంద, మహేష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, జి. శ్రీనివాసులు, హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## సియంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన దారమోని గణేష్



కల్వకుర్తి జనవరి 11 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు,నిజామాబాద్ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత సహకారంతో కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన మౌనిక భర్త ఆంజనేయులు కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ “15,000 రూపాయల చెక్కుని బిఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు,తెలంగాణ జాగృతి నాయకుడు,ఉప్పల వెంకటేష్ సైన్యం సభ్యులు దారమోని గణేష్ అందించడం జరిగినది.




## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే దాడులు చేస్తారా ?

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త, డా,ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు వారిపై భౌతిక దాడి చేయడానికి ప్రయత్నించి, పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం చాలా సిగ్గుచేటని దీని తీవ్రంగా ఖండిస్తున్నామనిఅన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్